కోదండరాము శతకము

13277

శ్రీరస్తు



కోదండరామశతకము.

ఇది

మంగు వేంకటరంగనాథశాస్త్రులచే

ముద్రించి ప్రకటింపబడెను.



మొదటికూర్పు 1000 ప్రతులు

కాకినాడ.

శ్రీవేంకటేశ్వర విద్యాసాగర ముద్రాక్షరశాల.

1914 వెల 0—1—0

శ్రీరస్తు.

కోదండరామశతకము.

శ్రీసీతాహృదయేశ్వర । వాసవము[stamp]
వ వర్ణితచరితా । దాసనుతయింతిపుకుజాల । వా
సాకోదండరామపరశుభనామ । ౧ ॥ రక్షోవంశవి
భంజన । పక్షికులాధ్యక్షగమనపన్నగశయనా । ర
క్షించుమునసుతిత్రిజగ । దక్షాకోదండరామ దను
జవిరామ । ౨ ॥ మందరధరమునినందిత । సుందర
పాదారవింద శుభగుణబృందా । కందర్పజనకసుజ
నా । నందాకోదండరామనతభృతసోమ । ౩ ॥ ప
న్నగరాట్తల్పగనా । విన్నపమాలింపు మొకటి వె
న్నుడనిన్నున్ । సన్నుతులుచేసివేడెద ॥ నన్నా
కోదండరామయసురవిరామ । ౪ ॥ శ్రీదానసుడ
యబ్రోవగ । రాదానిజదాసజనులరక్షించితివా ।
గాదాపద్దభవార్చిత । పాదాకోదండరామభండన
భీమ । ౫ ॥ ధరణిన్ మెరయునయోధ్యా । పురవర
మున కధిపుడగుచుబొగడొందుమహీ । వరనాయ
కుడగుదశరథు । డరుసుగకోదండరామ యసుర

విరామ । ౬ ॥ ఆదశరథునకుబంధుజ । నావరులగు సతులముప్పురశదృశశాంత । త్వాదికసుగుణులుగ లరుశు । భోధయకోదండరామ బుధనుతనామ । ౭ ॥ కౌసల్యాయుక్కైకసుమి । త్రాసతియునవంగబ రగుతరుణులతోను । ల్లాసమున దశరథుశుకడు । భాసిల్లెకోదండరామభండనభీమ । ౮ ॥ అంతటదశ రథభూపతి । సంతతిలేకునికిఁగోష్టిసలిపినుతించెన్ । శాంతులవసిష్ఠముఖమునిని । కాంతులకోదండరామ కలుషవిరామ । ౯ ॥ శిష్టులగుఋశ్యశృంగవ । సి ష్టులుదశరథుని చేతసేయించిరిస । న్నిష్టలువెల యగసుతకా । వేష్టియుకోదండ రామయినకుల సోమ । ౧౦ ॥ ఆయిష్టిజాతవేదుడు । పాయసపాత్ర గొని భూమిపాలుసదయుడై । డాయనృపతిగొ నెనదిశుభ । దాయకకోదండరామదనుజవిరామ। ౧౧ ॥ ఆపాయసపాత్రముగొని । భూపాలవరుండు సతులు ముప్పురకుసుదో । ప్తోపాయసమిడెరవిశు ల । దీపాకోదండరామ దితిజవిరామ । ౧౨ ॥ పర మాన్న భక్షణంబున । ధరణీశ్వరుడైన దశరథప్రి భునిసతుల్ । ధరియించిరిగర్భంబులు । సురనుతకో

దండరామసుగుణస్తోమ । ౧౩ ॥ సర్వసుపర్వులుజల
గఫు। సర్వసునక్షత్రచైత్రనవమిదినమునన్ శర్వను
తజనసమందితి । సర్వగకోదండ రామ సంగర
భీమ ॥ ౧౪ । పుత్రులను మిత్ర కేకయ । పుత్రియుగ
ని రధికబలులబుధ నుతశుభచారిత్రుల మువ్వుర
సుందర్శ । గాత్రులకోదండరామ కలుషవిరామ ॥
౧౫ ॥ దశకంధరుచేబాధల । దిశచెడిన్వేడుకొని
నత్రిదశులబ్రోవన్ । దశరధునికిబుట్టితినత । శశిధ
రకోదండరామ జలదశ్యామ । ౧౬ ॥ ముదమునగా
ధేయునిమఖ । సదనమునకు ననుజుగూడిజనుచు
నుదితిజుల్ జెదరగ తాటక దునిముతి । గద శ్రీకో
దండ రామ కలుషవిరామ । ౧౭ ॥ విశ్వామిత్రునితో
జని । విశ్వామిత్రులను దునిమి వెలసితివిభళీ । విశ్వ
ముబ్రోచెడిజైజగ-దీశ్వరకోదండరామ యినకులసో
మ ॥ ౧౮ ॥ ఘోరతరా కారంబుల । మారీచసుబా
హులనెదుమనుజాశులుబల్ । ధీరతరాగ్నిచనర
ఘు । వీరాకోదండరామ వినుతవిరామ । ౧౯ । పా
షాణము పదరజమున యోషిత్వమునొంద జేసితుజ్వ
లభూషా । భాషాపతినుతమంజుల । వేషాకోదండ

రామవినుతవిరామ । ౨౦ ॥ సదయత మిథిలేశునిమ
ఖ । శరదనము రంజిల్లనరిగి శర్వునిబలువిల్ ॥ విరచిం
చితిగదమునినుత । సదశ్రీకోదండరామ ఖండనభీ
మ । ౨౧ ॥ జనకుడుముదమున మీపద ॥ వనజంబులు
గడిగియాడెవసుధాతనయం । గనకాంబరధరత్రి
భువన । జనకాకోదండరామజలదశ్యామ । ౨౨ ॥ ఘ
ఖండగుభృగురాముడు । దారికినడ్డంబురాగదర్ప
మునెల్లం । బోరనడంచిన శ్రీరఘు । వీరాకోదండ
రామవినుతవిరామ । ౨౩ - సీతాలక్ష్మణులెంతయు ।
చేతోమోదమున గొలువచెలగుచుపురికిన్ । యా
తరిజనితిరిగదప్రి । ఖ్యాతిగకోదండరామ కలుషవి
రామ । ౨౪ ॥ పురజనులప్పుడు మీపద । సరసిజము
లుగొల్చినిల్చినన్నుతిసేయం । గరినెక్కి మహో
త్సవముగ । నరిగితెకోదండరామయసురవిరామ ॥
౨౫ ॥ దుందుభులు మెరయగాసుర । సందోహము
పుష్పవృష్టిసరసతగురియం । మందిరముబ్రవేసించి
తి । సుందరకోదండరామసుగుణసోమా । ౨౬ ॥ సరసత
మీజనకుడుమిము । ధరణికిపతిగాగజేయదలచిన
కలభా । సురపతులనుపిలిపింపడె । వరదాకోదండ

రామ వరగుణధామ । ౨౭ ॥ ముందరనుమృదంగ ధ్వను - లందముగాజలగ గణికలాడగబ్రిహ్మా । నం దంబైయుండెమదన । సుందరకోదండరామసుగు ణస్తోమ । ౨౮ ॥ ఆచందముగనిమందర - వేచని యాకైకతోడవినుపించనుయా । లోచనదగ పూ ర్వపువర - సూచనకోదండరామ సుగుణస్తోమ । ౨౯ ॥ ఆమందరమాటలువిని । ప్రేమయెుకించుక యులేక ప్రియునడిగెనుగా - కామినిరెండువరం బులు ॥ రామాకోదండరామ రాజలలామ । ౩౦ ॥ మనమునగైకజెలంగుచు । నినువనమునకనుపనొక టినెరిభరతునకింపు॥నపట్టముగట్టుటరెం । డనియె నుకోదండరామయసురవిరామ ॥ ౩౧ ॥ ఆమాటలు వినిదశరథ । భూమీశ్వరుడపుడు చాలబొగులుచు వగతో । నేమియననేరకుండెను । రామాకోదండ రామరాజలలామ

॥ ౩౨ ॥ జనకుని వరములుదీర్పగ । జనకసుత యుగొల్చి రాగజననాథమన । మ్మునసంతసంబు నొందుచు । జనితివెకోదండరామ జలదశ్యామ ॥ ॥ ౩౩ ॥ మునివేషంబులుదాలిచి । జనకజయునులక్ష్మ

ణుండు జనముదమునసా। వనమునకుజని తెమున్న
థ। జనకాకోదండరామ జలదశ్యామ ॥ ౩౪ ॥ గం
గాతటమునకపుడుచె। లంగుచుభూసుతనుగూడి
లక్ష్మణుతోడన్ ॥ రంగుగజనితె విహంగతు।రంగా
కోదండరామ రాజలలామ ॥ గంగాతీరంబునసుం
డంగా గుహుండపుడువచ్చె దమిమిమ్మునజూ। డం
గనుమునిహృత్సరసిజ। భృంగాకోదండరామ ప్రి
యశుభనామ ॥ ౩౬ ॥ గంగగుహుడుదాటింపగ।
బొంగుచునాగుహుని గరుణబ్రోచితివిగదా రం
గత్పిశంగవసనశు। భాంగాకోదండరామ భవహ
రనామ ॥ ౩౭ ॥ శ్రీజానకితోడభర। ద్వాజాశ్రమ
మునకుమీరువచ్చితిరిగదా। రాజవరాశ్రితకల్పక
భూజాకోదండరామ బుధనుతరామ ॥ ౩౮ ॥ సుర
సిద్ధ సాధ్యమునిజన। భరితంబగుచిత్రకూటపర్వత
మునకున్। సరగునవిచ్చేసితిగద। వరదాకోదండ
రామవరగుణధామ ॥ ౩౯ ॥ అక్కడనయోధ్యలో
పల। మిక్కటముగువగలబొగిలిమీజనకుండున్ ।
గ్రక్కునజనె నాకమునకు। చక్కనికోదండరా
మసంగరభీమ ॥ ౪౦ ॥ అంతవసిష్ఠాదులుభూ । కాం

తుడునాక మునకరుగ గనిబంచిరిసు । స్వాంతుల
మంత్రులభరతుని । చెంతకుకోదండ రామశివనుత
నామ ॥ ౪౧ ॥ సరగునభరతుడయోధ్యా । పురవర
మునకరిగి కైకబూనిన కార్యం । బెరిగెనుగదసురను
తపద । సరసిజకోదండరామ సంగరభీమ ॥ ౪౨ ॥త
నయునిగనుగొని కైకయు । మనమునసంతోష
మందిమందరతోడన్ । జనిభరతు గాంచిముదము
న । వినుమనెకోదండరామ వినుతవిరామ ॥ ౪౩ ॥
తన యానరకైపి । జనకునినేవరముల డిగి చయ్యో
న రాముని । వనమునకుజనగ జేసితి । ననెగాకోదం
డరామ యసురవిరామ ॥ ౪౪ ॥ ఆమాటలువినిభర
తుం । డేమేమియంత కార్యమేర్పడజేచితివి । శ్రీరామ
నుజానివిగదయనె । రామా కోదండరామ రాజల
లామ ॥ ౪౫ ॥ నిన్నునగూడునెనిన్నుం । గన్న య్యో
ననంగవలెనుగైకేయీమా । యన్న నెడబాయజే
సితి । నన్నెకోదండరామనతధృతసోమ ॥ ౪౬ ॥
మాత వెనాకను కేకయు । కూతురు వెనీవు యతని
కూతురవైతే । యీతీరుగ జేతువయ నెభాతిగకోదం
డరామభండనభీమ ॥ ౪౭ ॥ భరతుడు దశరథు నిక

శ్రే। బరమప్పుడుసంస్కరించి బంధుయుతముగా
॥ సరయూతీరమునకుజనెవరచా కోదండరామువ
రగుణధామ ॥ ౪౮ ॥ అలవాసోదకదానం। బులుభ
రతుండాచరించి భూమిసురులకుఁ। వలసినదాన
ములొసగెను!సలలితకోదండరామసంగరభీమ॥౪౯
॥ అంతటభరతుడుతమసా। మంతులుపౌరోహితు
లును మాన్యులుగొలువంచింతిలుచుబురికిజనెశ్రీ।
కాంతాకోదండరామ కలుషవిరామ ॥ ౫౦ ॥ శ్రీ
రామ రహితపురమున। నేరీతినినిల్వఁగూడునేయని
భరతుం। డారయుచుజిత్రకూటము। జేరెనుకోదం
డరామశివనుతనామ ॥ ౫౧ ॥ జడలుధరియించిభర
తుడు కడువడి చెతురంగసైన్యకవితుండైయ। ప్పు
డెవిముజూడగవచ్చెను। తడయక కోదండరామ
దనుజవిరామ ॥ సరగునభరతుడుమీపద। సరసిజ
ములకెరగినిలిచిసవినయమెసగఁ। గరములుమొగి
డిచియిట్లనె। సరసతకోదండరామసంగరభీమ॥౫౩
॥ అన్నా దశరథభూపతి। యన్నాకమ్మునకుయెన
వనయునొగ్రిబ్రో। వన్నిపురాగదవెయనె। గన్న
కోదండరామకలుషవిరామ ॥ ౫౪ ॥

ఆదరమున భరతునకు । పాదుకలనొసంగి రాజ్యపాలన సేయం
గాదగుననుచు ననుపితి । కాదా కోదండరామ వ
రగుణధామ ॥ ౫౫ ॥ శిరమున పాదుకలిడుకొని । పర
మోత్సాహంబుతోడ బట్టణమునకున్ । భరతుండ
రిగెనుగదకరి । వరదా కోదండరామ వరగుణధా
మ ॥ ౫౬ ॥ భరతుడు మీపాదుకలను । నిరతము బూ
జింపుచుండె నిశ్చలమతియై । వరనంది గ్రామంబున
సరసతకోదండరామ సంగరభీమ ॥ ౫౭ ॥ అంతట
మీరలు సీతా । కాంతాయుతులగుచు దండకావనికి
మహా । కాంత్రాజనితివిసద్గుణ । వంతా కోదండరామ ॥
వరగుణధామ ॥ ౫౮ ॥ ధీరతతోడవి రాధుడు । పో
రొనరింపంగ వానిపొంకము చెడబల్ । క్రూరశరని
హతిగూల్చినవీరా కోదండ రామ వినుతవిరామ ॥
॥ ౫౯ ॥ శరభంగునాశ్రమంబున । కరుదెంచిన నా
మునీంద్రుడతిముదమున మీ । చరణంబులు బూజింప
డె । వరదా కోదండరామ వరశుభనామ ॥ ౬౦ ॥
అంభోజనాభ వారిధి । గంభీరా కుంభజన్ముగనజనితి
పిగా । జంభాంతకనుతపదవి । శ్వంభరకోదండరా
మశాత్రవభీమ ॥ ౬౧ ॥ దక్షుండైనయగస్త్యుం । దక్షి

ణతపమునమీకునసియుగకోదండా । క్షయతృా
ణములిచ్చెను । రక్షాకోదండరామ యసురవిరా
మ ॥ ౬౨॥ మిత్రకులభూషణానీ । వత్రిమునీంద్రా
శ్రమమునకరిగితెశుభచా ॥ రిత్రామేచకఘననిభ ।
గాత్రాకోదండరామ కలుషవిరామ ॥ ౬౩ ॥ అన
సూయాదేవిజనక । తనయకుదివ్యాంగరాగతతు
లొసగెనుగా । మనమునసంతసమందుచు ॥ ఘనము
గకోదండరామ కలుషవిరామ ॥ ౬౪ ॥ స్వైరవిహా
రమదాసుర ఘోరజనస్థానమునకుంఠితగతిపరి ।
వార మొనరించితేభవ । దూరాకోదండరామదురి
తవిరామ ॥ ౬౫ ॥ దర్పకసంగరమునకై । నేర్పున
మిము జేరజనియెనిశ్చలమతితో । శూర్పనఖ యు
శయనీకృత । సర్పాకోదండరామ సంగరభీమ ॥
॥ ౬౬ ॥ శూర్పనఖముక్కు చెవులును । నేర్పు
నగోయించితౌరనీయనుజునిచే ॥ దర్పకహారనుత
హృతరిపు । దర్పా కోదండరామ దనుజవిరామ ॥
॥ ౬౭ ॥ ఖరదూషణాదిరాక్షస । వరులురువడిబవర
మునకువచ్చినవారిం।దురమునబడగూల్చినరఘువ
రశ్రీకోదండరామవరగుణధామ ॥ ౬౮ ॥ పంచవటీ

తీరంబున । కంచితముగసీతతోడ నరిగితివిగదా
కాంచనమయచేలాని । న్నెంచెద కోదండరామ
యినశతధామ ॥ ౬౯ ॥ అకల్పడ లక్ష్మణు తోడను ।
చకల్పగనొక పర్ణశాలసమకూర్పుమటం । చెకల్ప
వదయచేబలికిన । చకల్పనికోదండరామసంగరభీ
మ ॥ ౭౦ ॥ దక్షతలక్ష్మణకృతఘన । లక్షణయుతప
ర్ణశాలలోనిల్చితెశ్రీ।పక్షీందర్వాహాత్రిజగ।దర్క్షా
కోదండరామ దనుజవిరామ ॥ ౭౧ ॥ ఆపర్ణశాలలో
పల । భూపుత్రీసహితులగుచు పొలుపమరంగా ।
కాపురముండితిరిగదా । శ్రీపాకోదండరామ శ్రిత
నుతనామ ॥ ౭౨ ॥ లంకకుశూర్పనఖయుజని । పొం
కముగారావణునకు బోధించెనుగా । శంకరనుత
పదభక్తవ । శంకరకోదండరామసంగరభీమ ॥ ౭౩ ॥
అంతటనాపొల్యస్త్యుడు । కంతుశరాక్రాంతుడ
గుచు గదలెనుగదెయే । కాంతముగామారీచుని ।
చెంతకుకోదండరామ శివనుతనామ ॥ ౭౪ ॥ మీరు
న్న చోటకపుడే । మారీచసహాయుడగుచుమద
సంయుతుడా । యారావణుండువచ్చెను ।వీరాకో
దండరామవినుతవిరామ ॥ ౭౫ ॥ మారీచుడపుడు

కాంచన । సారంగత్వంబునొంది సరగుననపుడే
మీరుండినయడరు జేసుధీరాకోదండరామ దేవల
లామ ॥ ౭౬ ॥సుందరరూపకురంగము । ముందరగ
నబడగజూచి ముదమునమిముభూ ॥ నందనయు
బట్టితెమ్మనె । సుందరకోదండరామ సుగుణస్తోమ ॥
॥ ౭౭ ॥ అంతటమీరుకురంగము । చెంతనుజనిపట్టబో
వజెలగుచునదిబల్ ॥ గంతులువేయుచుజనె శ్రీకాం
తా కోదండరామ కలుషవిరామ ॥ ౭౮ ॥ దూరంబు
గజనిపాదలను । దూరంగనిమికు ౹ టంపు తూపున
నపుడే । మారీచునిగూల్చితిరఘు । వీరాకోదండరా
మ వినుతవిరామ ॥ ౭౯ ॥ లక్ష్మణయనికూయుచునఘు
లక్ష్మధుదనుజుండు గూలలవినీవనియా । లక్ష్మణలో
చనజనుమనె । లక్ష్మణుకోదండరామ లాలితనామ
॥ ౮౦ ॥ భ్రాతనయబల్క గసుమి । త్రాత నయుడు
జనకరాజతనయకునతుడైయాతని పలుక దిగాద
నె । భాతిగకోదండరామ భవహరనామ ॥ ౮౧ ॥
ఆపలుకులువినిజనకజ। కోపంబునబలికెనోయికుటి
లాత్మకనా । ప్రాపుమదిగోరితేయనె । శ్రీ కోదండ
రామ శ్రితనుతనామ॥౮౨॥ మీరలుజనినతెరవుదా॥నా

రాయుచుసుమిత్రతనయుడరిగినయంతం। యా రావణుడరుదెంచెను। ధీరత కోదండరామ దేవలలామ ॥ ౭౩ ॥ అంతటనారావణుడొక। వింతతపసిరూపమూనివేగమెసీతా। కాంతయెడకుజనె లక్ష్మీకాంతాకోదండరామ కలుషవిరామ ॥ ౭౪ ॥

మునివేషమూనివచ్చిన। దనుజునిగని జనకతనయతాపసుడౌనం। ననిపూజింపదొడంగెను ॥ ఘనముగకోదణ్డ రామకలుషవిరామ॥౭౫॥ తనుబూజింపగవచ్చిన। జనకజగనిరావణుండుసరగుననప్పుడే।గొనిచనియెనులంకకుముని। జననుతకోదండరామ జలదశ్యామ।౭౬॥ దనుజుడు గొంపోవగనా। జనకజ శ్రీరామచంద్ర సద్గుణసాంద్రా। నను రక్షింపుమటంచును। జనియెనుకోదండరామ జలదశ్యామ।౭౭॥ సరసిజముఖిపలుకులువిని। త్వరుడై రావణుడు బోవుదారికినడ్డంబరిగె జటాయువుకలనకు। సరగునకోదండరామ సంగరభీమ।౭౮॥ రావణుతో సంగరమును। గావించిజటాయువపుడు ఘనపక్షంబుల్। లావుజడక్ మూర్ఛిల్లెను। భూవరకోదండరామ బుధనుతనామ।౭౯॥ అంతదశకంఠుడవనిజ। నెంతయుగొనిపోయిలంకనిడియె నొకవనా। భ్యంతరమున సదమికమలా। కాంతాకోదండ రామకలుషవిరామ।౮౦॥ ఆపర్ణశాలలోపల। భూపుత్రియుమెలగకుంట బొడగనియంతో। తాపమునవెదకబూనితె। భూపాకోదండరామ బుధనుతనామ।౮౧॥ దక్షుతలక్ష్మణుడునుమీ। రాక్షణమునసీతజాడ నరయుచునెదుటం। బక్షీంద్రుగంటి రాశ్రిత। రక్షాకోదండరామ రాజలలామ।౮౨॥ జనకసుతవార్తయప్పుడు। వినుపింపజటాయునకు విధులోకంబుల్। ఘనముగనొసగినదశరథ। తనయాకోదండరామ దనుజవిరామ।౮౩॥ సింధుగభీరామీరుక। బంధునిబంధముల్లి బాపిరవిజుతో। సంధియొనరిచితెజితభవ। బంధా

కోదండరామ భవహరనామ ॥౯౪॥ పంపాతీరంబుననను । కంపన్ శబ
రియిచ్చుఘనతరపూజల్ । యింపుగగొని ఫలములుభుజి । యింపవెకో
దండరామయినకులసోమ ॥౯౫॥ అంతటభానుజుడునుమీ । చెంతకుహ
నుమంతుబనుప జలగుచునతడుఁ సంతసమున వచ్చెసుగుణ । వంతుడు
కోదండరామ వరగుణధామ ॥౯౬॥ ఇనజునితోడుతనెయ్యము । దనరగ
గావించియింద్రతనయునినొకయమ్మున బడవేయవెనిమిషం । బునశ్రీ
కోదండరామబుధనుతనామ ॥౯౭॥ ఇనతనయుని గిష్కింధకు । మనమల
రగబ్రభునిజేసి మహిసుతవెదుకఁ । వనచరులను బంచితిబుధ । జనను
తకోదండరామ జలదశ్యామ ॥ ౯౮ ॥ మారుతతనయుండప్పుడు । వా
రిధినలీలదాటి వరసౌధములఁ । మీరినలంకఁగనెనని । వారణకో
దండరామ వరగుణధామ ॥ ౯౯ ॥ లంకాన్వేషణమొనరిచి । పంకజ
ముఖిసీతగాంచి భాషించియుని । శ్శంకవనభంగమొనరిచె । కొంకకకో
దండరామ కుజనవిరామ ॥ ౧౦౦ ॥ అక్షకుమారుడుమొదలగు । రాక్ష
సవీరులనుద్రుంచి రావణునిదగఁ ॥ వీక్షించిలంకకాల్చెను । దక్షుడు
కోదండరామ దనుజవిరామ ॥ ౧౦౧ ॥ అంతటహనుమంతుడుమీ, చెం
తకుకుతుకమునవచ్చి సీతాకుశలం ।బంతయునుదెల్పెసీతా । గాంతాకో
దండరామ కలుషవిరామ ॥ ౧౦౨ ॥ జానకిసందేశమువిని । దానవవ
రు పురమునకును దండెత్తితివా । వానరవీరులుగొల్వఁగ । ధీనిధికోదండ
రామ దేవలలామ ॥ ౧౦౩ ॥ శరణన్నావిషభీణు । గరుణంరక్షించివా
ర్థిగట్టించియువా । నరవరులుగొలువలంకకు । నరిగితెకోదండ రామయు
సురవిరామ ॥౧౦౪॥ లీలఁకపిసైన్యములను । వేలాఖ్యనగంబునందు విడి
యించియును । వ్వాలిసుతుసంధికలిపితి । పోలగకోదండ రామబుధనుత
నామ ॥౧౦౫॥ ఇంద్రజిని తనయుడపుడును । రేంద్రకొలువుజేరి రాక్ష
సేంద్రునితోరా । జేంద్రుసతినొసగిమనుమనె । సాంద్రతకోదండ రామ
సంగరభీమ ౧౦౬॥ అంగదుపలుకులకునసుర । పుంగపుడపుడతని జూచి
పోపోకపిన్నే । నంగననొసంగననిమొచె । లంగుచుకోదండ రామలాలిత
నామ ॥౧౦౭॥ పవనసుతాంగదరవినుత । గవయగ వాత్స్యాగ్యచేకకపివరు

ండికే । బవరమునకునని పిలిచితివి భూ । ధరవరకోదండ రామదనుజవిరామ।
౧౦౮॥ జాంబవదాదులుపటు సమ । రంబునను ప్రహస్తముఖ్యరాక్షసు
లనుద । ర్పంబున ద్రుంచిరి కుమురభ । సంబునకోదండ రామసంగరభీమ
౧౦౯॥ ఘటకర్ణాదికదనుజుల । పటుశరపీడితులజేసి భండనభూమిన్ ।
తటుకున గూల్చితివిగదా । చటులతకోదండ రామజలదశ్యామ।౧౧౦॥
సుత్రామజిత్తుకలన సు । మిత్రాసుతుడవని గూల్చెమించినబలిమిన్ ।చి
త్రోమ్మగఘనసుందర । గాత్రాకోదండ రామకలుషవిరామ।౧౧౧॥ మఖ
వన్మఖదివిజులకును । సుఖదముగ మహోదరాదిసురకంటకులన్ । శిఖిస
మశరముగూల్పవె । సుఖదాకోదండ రామసుగుణస్తోమ।౧౧౨॥ అమ
రులు సంతసమందగ । కమలజుశరమునను పఙ్క్తికంధరుననిన । శ్రమ
మునగూల్చితిఖగరా డ్గమనాకోదండ రామకలుషవిరామ।౧౧౩॥ సుర
లున్మేలనిపొగడగ । గరమొప్పవిభీషణుని సుఖస్థితిలంకా । పురమునలిపి
తివిగదా । తిరముగకోదండ రామదేవలలామ ।౧౧౪॥ సీతన్మదమునబవ
నజు । చేతన్ రాబనిచిజ్వలిత శిఖిజొరగనప । ఖ్యాతిదొరగజేసితి। వాతరి
కోదండ రామయసురవిరామ।౧౧౫॥ పావకుడవనిజ దోడ్కొని తావ
కపద మాశ్రయించి ధరణిజ త్రిజగత్పావని జేకొనుమనెన్ । శ్రావణకో
దండ రామయసురవిరామ ।౧౧౬॥ కమలభవాదులుమైథిలి । విమలవ్రత
నాదరింపవేయనివేడన్ । గమలానన జేకొంటివి । సుమహితకోదండరా
మసుగుణస్తోమ।౧౧౭॥ అనిలజసుగ్రీవాదిక । వనచరులు విభీషణుండు
వసుధాసుతయున్ । యనుజుడురాబుష్పకమున । జనితివికోదండ రామ
జలదశ్యామ ।౧౧౮॥సీతాపతివైకొనిప్ర । ఖ్యాతిగనునయోధ్య కరిగికడు
ముదమొదవన్ । మాతలకునతులొనర్పవె। భాతిగకోదండరామ భండ
నభీమ ।౧౧౯॥ సురలుసుమవృష్టిగురియగ ॥ పరమమునులు వేదమంత్ర
పఠనముసేయన్ । ధరణీభరముపహించితి । వరదాకోదండ రామవరగు
ణధామ।౧౨౦॥ శ్రితజనవత్సలమానస । శ్రుతిగణసంస్తూయమానశుభ
చరితమరు । త్పతిముఖపూజితచరణ । ద్వితయాకోదండ రామవినుతవి
రామ।౧౨౧। ఎరటంగుటూరివంశే। శ్వరుడావేలా న్వయ ప్రవర్యుం

షగు శ్రీ। నరసింహసుకవిపౌత్రుడ। వరదాకోదండరామ వరగుణధాను ౧౨౨॥ రెండవగీష్పతియనభూ। మండలవిదితుండు కొండమంత్రియ తనిపుత్రుండను సుబ్బయమంత్రివ। రుండనుకోదండరామ శ్రుతిమయధామ।౧౨౩॥ నీదయచేనిర్మించితి। భూదయతాలక్షణంబు పొలుపెరుగను నన్నాదరమునరక్షింపుము। శ్రీదాకోదండ రామశ్రుతనుతనామ।౧౨౪॥ నీనామాంకితకంద। స్తోమముపఠియింప వినగజూచునరులకు।ద్దామశుభంబులగృపని। మ్మీమహికోదండ రామయినకులసోమ।౧౨౫॥ మంగళ మునీకుత్రిజగ। న్మంగళకరచరితరత్న మండితహారా। మంగళమునీకు శాత్రవ। భంగాకోదండ రామభవహరనామ।౧౨౬॥ మంగళమునీకు శ్రితజన। మంగళకరచరణ దివ్యమకుటాభరణా। మంగళమునీకు గరుడ తు। రంగాకోదండరామ రవికులసోమా।౧౨౭॥ జయమంగళమగునీకు వి। జయకరచారిత్ర పద్మజస్తుతచరణ। ద్వయవిపులపక్షవిశ్వా॥ శ్రయ శ్రీకోదండరామ సద్గుణధామ॥ ౧౨౮॥

కోదండరామశతకము.

సంపూర్ణము.

—:—

ప్రకటన.

గోదావరిజిల్లా కాకినాడ నగరంమశీదువీధి నెం 1862 రు యింటి యందు శ్రీ వేంకటేశ్వర విద్యాసాగర ప్రెస్సు అనుపేరుతో అచ్చుఆఫీసువుంచి అనేకరకముల ఆంధ్రగీర్వాణ గ్రంథములు ముద్రించి విక్రయించుచున్నారము మావద్దగ్రంథములుకొనువారికి వైశ్యులనంబరగు గవరకోమటులజాబితా వుచితముగాయివ్వబడును. వెల 0—0—6

మంగు, వేంకటరంగనాధరావు.

బుక్కు సెల్లరు, గోదావరిజిల్లా, కాకినాడ.